విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 10 సెప్టెంబరు 2025 8 పేజీలు

యూరియా బ్లాక్ మార్కెట్‌పై

నిరసనల వెల్లువ

యూరియా అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలం

- బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలి
- యూరియా సహా ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి
- వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు
- వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి
- రైతులతో ఆర్డీవోకి వినతిపత్రం అందజేసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా వైయస్సార్‌సీపీ చెపట్టిన ర్యాలీ విజయవంతం అయిందని రైతులకు అవసరమైన యూరియా అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆరోపణ చేశారు. ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వరి సాగు జరుగుతుంటే రైతులు అందల్సిన ఎరువులు, యూరియా కూటమి నాయకులు ఇళ్లల్లో నిల్వ ఉంటున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా మేరుగ నాగార్జున, కోన రఘుపతి నియోజకవర్గ ఇంచార్జ్‌లతో కలసి వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగ నాగార్జున మాట్లాడుతూ యూరియా మిగతా 2 లో ...

వైసీపీ ఆధ్వర్యంలో ఉద్రిక్తతల మధ్య రైతుల ధర్నా

- దగాకోరు ప్రభుత్వం ఎన్డీప
- వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి, మాజీ ఎమ్మెల్యే అన్నా, కుందూరు తీవ్ర విమర్శ

విశాలాంధ్ర-మార్కాపురం : యూరియా అక్రమ నిల్వలను వెలికితీయాలని సబ్సిడీపై రైతులకు యుద్ధ ప్రాతిపదికపై అందించాలని ఎన్డీఏ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రకాశం జిల్లాలో వైసీపీ మంగళవారం తలపెట్టిన ప్రదర్శన, ధర్నా కార్యక్రమం పోలీసుల ఉద్రిక్తతల మధ్య సాగింది. వైసీపీ రైతు ప్రదర్శనకు అనుమతి లేదంటూ, దాన్ని ధిక్కరిస్తే అరెస్టులు తప్పవని పోలీసులు వైసీపీ నాయకులకు సోమవారం అర్ధరాత్రి నోటీసులు అందజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన వైసీపీ రైతు ధర్నా కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిలు మాట్లాడుతూ యూరియాను అక్రమ గోడౌన్‌లలో నిల్వవుంచి రైతులకు సకాలంలో ఇవ్వకుండా వ్యాపారస్తులతో రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపి అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమమే తమ సంక్షేమం అని పదేపదే ప్రకటించే చంద్రబాబు ఆచరణలో మిగతా 2 లో ...

రేపు పవన్ పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలంలోని నగరవనంలో ప్రత్యేక కార్యక్రమం జరగనుందన్నారు.అంతరించి పోతున్న తాటి మొక్కలను సంరక్షించాలనే సదుదేశంతో నగరవనానికి వచ్చే మార్గంలో పవన్ కళ్యాణ్ తాటి మొక్కను నాటుతున్నారన్నారు. అనంతరం నగరవనంలో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తారన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందికి నివాళులు అర్పించనున్నారన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ మిగతా 2 లో ...

ఎరువులు, యూరియా నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులను, ముఖ్యంగా యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రైవేటు డీలర్లు కూడా నిబంధనల మేరకు పని చేస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు. జిల్లాలోని ఎరువుల డీలర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఊపందుకోవటం, ఎరువుల అవసరము - లభ్యత, షాపుల నిర్వహణ తీరు, ఉల్లంఘిస్తే ఎఫ్.సి.ఓ.-1985 చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై డీలర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియాకు కొరత లేదని ఈ సందర్భంగా కలెక్టర్ పునరుద్ఘాటించారు. అవసరం మేరకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో 70 శాతాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా, మిగిలిన 30 శాతాన్ని ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు డీలర్లు కూడా రైతులలో ఎలాంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా ఎరువులను విక్రయించాలని ఆమె చెప్పారు. షాపులకు ఎరువులు చేరినప్పటి నుంచి వాటిని రైతులకు విక్రయించే వరకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల లభ్యతకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఐ.ఎఫ్.ఎం.ఎస్. సైట్ లో నమోదు చేస్తూ ఉండాలని, ఇదే విషయాన్ని వాటి ధరలతో సహా రైతులకు తెలిసేలా షాపుల ముందు కూడా డిస్ప్లే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చట్టప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ఎరువుల షాపులను తనిఖీ చేసేందుకు రెవిన్యూ, పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను కాలానుగుణంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. డీలర్లకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తాము తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నిర్మాణాత్మక పనులను మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల పనులను మంగళవారం పరిశీలించి ఎక్కడా కూడా నాణ్యత లోపం లేకుండా ప్రతిష్టవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు తగు ఆదేశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామ నాయకులు పాఠశాల సిబ్బంది పి సురేష్, కాంట్రాక్టర్ నవీన్, హరిబాబు పాల్గొన్నారు.

'అన్నదాత పోరు'లో బూచేపల్లి, దద్దాల

రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని ఆక్షేపించిన వైఎస్సార్‌సీపీ

విశాలాంధ్ర - కనిగిరి : రాష్ట్రంలో పెరుగుతున్న యూరియా కొరత, బ్లాక్ మార్కెట్ దోపిడీ, పెట్టుబడి సాయం లభించకపోవడం వంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మంగళవారం కనిగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ రైతులతో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డీఏవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం క్యూలో నిలుస్తుంటే మంత్రి అచ్చెన్నాయుడు బఫే భోజనాన్ని గుర్తు పెట్టుకోవడమే దౌర్భాగ్యమన్నారు. బస్తా రూ.200 ఉండాల్సిన యూరియాను రూ.600 వరకు కొనాల్సి వస్తోందని, బ్లాక్ మార్కెట్‌కి మద్దతు ఇస్తున్నట్టుగా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర, ఉచిత పంట బీమా, సున్నా వడ్డీ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేసిన నేతలు, వైఎస్సార్‌సీపీ పాలనలో రైతు భరోసా, విత్తనాలు, ఎరువుల సౌలభ్యం అందుబాటులో ఉంచిన విధానాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా రైతులకు అండగా నిలుస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనసేన సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మార్కాపురం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేనపార్టీ కార్యకర్త గురునాథం కుటుంబ సభ్యులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆ పార్టీ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, రాయపాటి అరుణ ఆధ్వర్యంలో మంగళవారం ఐదు లక్షల రూపాయలను చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మృతి చెందిన ప్రకాశం జిల్లాలోని ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరుగుతుందని అన్నారు. జనసేన పార్టీలో చేరే వారికిసభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ చేయడం కూడా జరుగుతుందని అన్నారు. ప్రకాశం జిల్లాలో దాదాపు 63 వేల మంది సభ్యులు పార్టీలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను పట్టి పీడిస్తున్న యూరియా కష్టాలు

విశాలాంధ్ర, కొల్లూరు : ఖరీఫ్ సాగుకు అవసరమైన యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో వైఫల్యం చెందడంతో అన్నదాతలను యూరియా కష్టాలు పట్టి పీడిస్తున్నాయి. పీఏసీఎస్, జీడీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాలకు వచ్చిన యూరియా వచ్చినట్లు అయిపోతున్నా రైతులకు మాత్రం యూరియా అందకుండా పోతుండటంతో కర్షకులు ఆగ్రహావేశాలకు గురవుతున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సులతో లెక్కకు మించి యూరియా బస్తాలు నాయకులకు, వారి అనుయాయులకు చేరిపోతుండటంతో రైతులు యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం కొల్లూరు గ్రోమోరు కేంద్రం వద్ద యూరియా పంపిణీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఒక దశలో సహనం కోల్పోయిన రైతులు అధికారులపైకి దూసుకువెళ్లడంతో తోపులాటలు జరిగాయి. ఓపిక నశించిన రైతులు వ్యవసాయశాఖ, రెవెన్యూ, పోలీసు సిబ్బందిని ముట్టడించి యూరియా పంపిణీ స్లిప్పుల కోసం ఎగబడటంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారి తీసింది. అధికారులు వారిని అదుపుచేయలేక చేతులెత్తేయడంతో భారీ తోపులాటల మధ్య అధికారుల వద్ద ఉన్న యూరియా స్లిప్పులను రైతులు లాక్కునే పరిస్థితి ఏర్పడింది. స్లిప్పులు తీసుకున్న రైతులే తిరిగి లాక్కోవడంతో యూరియా కోసం వచ్చిన సగం మందికి పైగా రైతులకు యూరియా దొరకకుండా పోవడంతో అధికారుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేముల మోజేష్ వలన
ప్రాణహాని ఉంది

దుడ్డు ఏమేలియమ్మ ఆవేదన

విశాలాంధ్ర-ఒంగోలు : బిజెపి నాయకులు అని చెప్పుకుంటున్న పేముల మోజేష్ వలన నా కుటుంబానికి ప్రాణ హాని ఉందని ఒంగోలుకు చెందిన బాధిత మహిళ దుడ్డు ఏమేలియమ్మ ఆరోపించారు. బాధితురాలికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అండగా నిలిచారు. మంగళవారం ఇరువురు అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను బాధితురాలు ఏమలియమ్మ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే దుడ్డు ఏమలియమ్మ భర్త జయచంద్రరావు విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ 25 జనవరి 2025న మరణించారు. మరణం అనంతరం 25 ఫిబ్రవరి 2025న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకుని ఒంగోలు తహసీల్దార్ వారి కార్యాలయాన్ని సంప్రదించాను. అయితే 8 నెలలు గడుస్తున్నా ఇంత వరకు సర్టిఫికేట్ ఇవ్వక పోగా కుంటి సాగులు చెబుతూ తహశీల్దార్ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం విఫలం

(మొదటిపేజీ తరువాయి)

కావాలంటే తెలుగుదేశం పార్టీ వాళ్ళ ఇంటికి వెళ్లి చేతులు కట్టుకొని అడుక్కోవలసిన దుస్థితి ఈ రోజు రైతులకి ఏర్పడిందన్నారు. అవసరమైన చోట కాకుండా అవసరం లేని చోట్ల యూరియా బస్తాల నిల్వలు ఉంటున్నాయని ఆరోపణ చేశారు.అంతే కాకుండా ప్రక్క ప్రక్క ఊర్లకి తగాదాలు పెట్టే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసిన సమయంలో రైతులకు నాట్లు వేసినప్పటి నుంచి కోత కోసి ధాన్యాన్ని అమ్ముకునే వరకు రైతులకు వైసీపీ ప్రభుత్వం అండదండలుగా ఉంది,కానీ అటువంటి పరిస్థితి ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో కనబడుటలేదన్నారు.

- రైతుల కోసం ఇటువంటి ధర్నాలు కాదు అవసరమైతే ఎంటువంటి నిరసన కార్యక్రమాలు చేయడానికి అయినా వెనకాడేది లేదని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా వైయస్సార్‌సీపీ ఉంటుందని కోన రఘుపతి అన్నారు.యూరియా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అన్నదాతను పలు రకాలుగా ఇబ్బంది పెడుతున్న ఈ కూటమి ప్రభుత్వం చరిత్రలో లేదన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని కంటికి రెప్పలా

కాపాడమన్నారు. నాణ్యమైన విత్తనాలు మొదలు రైతు భరోసా,ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి కృషి చేశామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల పరిస్థితి అతిదయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో వేయాల్సిన యూరియా కూడా బ్లాక్ మార్కెట్‌కి తరలి రైతుల నెత్తిన పెనుభారంగా మారిందన్నారు.యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవలో అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యక్రమాలను అనుసరిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమం అనంతరం ఆర్డీవో గ్లోరియాకు పార్టీ నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్,చేజర్ల నారాయణ రెడ్డి, జోగి రాజా,చెల్లా రామయ్య,దొంతి రెడ్డి సీతారామిరెడ్డి, మార్పు బెనర్జీ,మండే విజయ్ కుమార్, వడ్డీముక్కల డేవిడ్, కొక్కిలిగడ్డ చెంచయ్య, మల్లెల పవన్, బొలిమేర అనిల్ కుమార్,కటికల యెహోషువ, జయభారత్ రెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి,దేవరకొండ గోపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు పవన్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులతోనూ ఆయన సమావేశం కానున్నారన్నారు. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ద్వారా బాపట్లకు రానున్నారని చెప్పారు. పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షిస్తారన్నారు. ఆయన వెంట ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ ఉన్నారు.

ఉద్రిక్తతల మధ్య రైతుల ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం రైతుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పండించిన పంటకు ఎటూ కల్పించలేని ఈ ప్రభుత్వం రైతుకు అవసరమైన ఎరువులను కూడా సకాలంలో పంపిణీ చేయలేకపోతుందని ఇలాంటి ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని వారు విమర్శించారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందని దీనికి కారణం ఈ ప్రాంత ప్రజలు వైసీపీని ఆదరిస్తున్నారనే దురుద్దేశంతో పాలకవర్గం ఉందని విమర్శించారు. మార్కాపురం ప్రాంతంలో వైద్య సేవలు అందించేందుకు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాయవరంలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపడితే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని పూర్తి చేయాల్సింది పోయి అర్థాంతరంగా నిలుపుదల చేయడం ఈ ప్రాంతాన్ని అన్యాయానికి గురిచేయడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధంగా రైతు సమస్యలపై తమ పార్టీ ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తే ప్రభుత్వం పోలీసులు ఎక్కడా లేని ఆంక్షలన్నీ రుద్ది ఆటంకం కల్పించిందని వైసీపీ నేతలు అన్నా రాంబాబు, కందూరు నాగార్జునరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌ఆలీబేగ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు వెన్నా హనుమారెడ్డి, కేవీ రమణారెడ్డి, ఎంపీపీలు బండి లక్ష్మీదేవి, ఎస్ సుబ్బారెడ్డి, డి కిరణ్‌గౌడ్, వైసీపీ యువజన రాష్ట్ర విభాగం సహాయ కార్యదర్శి గాయం శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మురారి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె సలీం, నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బొగ్గరపు శేషయ్య, వైసీపీ రాష్ట్ర పోలింగ్ బూత్ విభాగం సెక్రటరీ రవిచంద్ర, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బట్టగిరి తిరుపతిరెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, డి.నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గట్టి బందోబస్తు : వైసీపీ రైతు ధర్నా సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డీఎస్పీ డాక్టర్ యు నాగరాజు ఆధ్వర్యంలో కంభం సీఐ కె మల్లికార్జునరావు పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఏటీఎం ప్రారంభోత్సవానికి పరిశీలన

విశాలాంధ్ర-సిఎస్ పురం : శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కెనరా బ్యాంకు ఏటీఎం సేవలు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం కెనరా బ్యాంక్ ఏజీ జీ రవి పరిశీలించారు. మాట్లాడుతూ ఎటియంలో మిషన్, ఎలక్ట్రిషన్, సి.సి కెమెరాల ఏర్పాటు వంటి పనులు పూర్తయ్యాయని ఇంటర్నెట్ సేవలు పూర్తి కాగానే రెండు, మూడు రోజులలో ఏటీఎం సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. ఇక్కడ నగదు తీసుకోవడంతో పాటు బదిలీ చేసుకొనే అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు కెనరా బ్యాంక్ ఏటిఎం సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, ఉపాధ్యాయులు వెంకట రామయ్య, తిరుపతయ్య,కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, స్కూల్ ఛైర్మెన్ మస్తాన్ రెడ్డి,షేక్ అహమ్మద్, ఇరగని మాధవ రావు, కదిరి ప్రసాద్, ఖాసీం భాష, నరేష్, కన్నయ్య పాల్గొన్నారు.

గురువారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పంచాయతీ పరిధిలోని గోపాలపురంనకు చెందిన పోలు గురవ రెడ్డి (68) ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మండలం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సోమవారం ఉదయం గురువారెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించారు. వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, వైసిపి గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి, కోట వెంకట కృష్ణ రెడ్డి, చిన్నపుల మాల్యాద్రి, శేషి రెడ్డి, సోమి రెడ్డి, సురేష్ తదితరులు నివాళులు అర్పించి కుమారులు వెంకటరెడ్డి, బాలు రెడ్డిని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యుత్ షాకుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం పోలవరం గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే మండలంలోని పోలవరం ఎస్సీ కాలనీకి చెందిన నంబూరి జకరయ్య(67) తన ఇంటిలో మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. మృతునికి భార్య పిల్లలు కలరు.

యూరియాపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రౌతుపల్లి, ఎడమకళ్ళు, చింతలపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "యూరియా అవుట్ రీచ్" పై కార్యక్రమం నిర్వహించి రైతులకు యూరియా వినియోగం మరియు లభ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎడమకళ్ళలో ఈ కార్యక్రమం నందు డిప్యూటీ తహసిల్దార్ జె. వెంకటయ్య మాట్లాడుతూ యూరియా ఎరువు కొమరోలు మండలంలో ఎక్కడా కొరత లేదని, రైతులకు కావలసిన ఎరువులు ప్రైవేట్ దుకాణాలు మరియు రైతు సేవ కేంద్రాల ద్వారా అవసరమైన మేరకు అందజేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేస్తూ ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా ఎరువులను పంటలలో అధికంగా వాడటం వల్ల భూమి యొక్క భౌతిక, రసాయన లక్షణాలు దెబ్బతింటాయి, ఇది నేల ఆరోగ్యం మరియు పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

నేల ఆరోగ్యం దెబ్బతినడం:

అధిక యూరియా వాడకం వల్ల నేల యొక్క భౌతిక మరియు రసాయన లక్షణాలు దెబ్బతింటాయి. నేల యొక్క నీటి నిలుపుదల సామర్థ్యం మరియు పోషకాలను గ్రహించే శక్తి తగ్గుతుంది.

సూక్ష్మజీవుల నాశనం:

నేలలోని పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయి, దీనివల్ల పోషకాలు మొక్కలకు అందకుండా పోతాయి.

భూమి చౌడుబారడం :

యూరియా అధికంగా వాడితే, నేల చౌడు బారిపోతుంది, ఇది పంటల పెరుగుదలకు అనుకూలం కాదు.

తెగుళ్లు మరియు చీడపీడల బెడద:

యూరియా అధికంగా వాడటం వలన పంటలు ఎక్కువ పచ్చగా మరియు మెత్తగా తయారవుతాయి, దీని వలన తెగుళ్లు మరియు చీడపీడలు సోకే అవకాశం పెరుగుతుంది.

పెట్టుబడుల పెరుగుదల:

అధిక యూరియా వాడకం వలన ఎరువుల కోసం పెట్టుబడులు పెరిగి, రైతులకు లాభాలు తగ్గుతాయి.

పర్యావరణ సమస్యలు:

యూరియా అధికంగా వాడటం వలన నత్రజని కాలుష్యం మరియు పర్యావరణానికి హాని కలుగుతుంది.

నివారణ మార్గాలు:

సేంద్రియ ఎరువులు వాడటం, పచ్చిరొట్టెలు వేసి దున్నడం, పశువుల ఎరువు వాడటం వంటివి చేయడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంచాలి. భూసార పరీక్షలు చేయించి, అవసరమైన ఎరువులను మాత్రమే వాడాలి. యూరియాను మోతాదుకు మించి వాడకూడదు. పంటలకు అవసరమైన ఇతర పోషకాలను కూడా అందించాలి. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు మరియు నానో ఎరువులపై రైతులు దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, సులేమాన్, సౌభాగ్యవతి, గుర్రప్పదు మరియు రైతులు పాల్గొన్నారు.

నానో ఎరువులు వాడాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రసాయన ఎరువుల వాడకం తగ్గించి ద్రవరూపంలో లభించే చిన్న పరిమాణం గల ఎరువుల్ని వాడాలనే నినాదంతో యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం పై మంగళవారం మండల తాసిల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ,మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావుల ఆధ్వర్యంలో మంగళవారం మండలములోని చింతగుంట్ల వాగుమడుగు గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ తమీం అన్సార్య ఆదేశాల మేరకు రసాయ ఎరువులు వాడకం తగ్గించి నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందామని కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లోని రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నల్ల బర్లి సాగు నారుమళ్ళ సాగు చేస్తుంటే వెంటనే మండల తాసిల్దార్ ఎంపీడీవో ,మండల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులు వాడకంపై రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విక్రమ, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్, సాయి లక్ష్మీ పాల్గొన్నారు.

నల్ల బర్లి పొగాకు సాగు చేయొద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు నల్ల బర్లి పొగాకును సాగు చేయవద్దని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు, ఇన్చార్జి ఎంపీడీవో షేక్ అబ్దుల్ రహీం అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మారెళ్ళ, నాయుడుపాలెం, పోలవరం గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. అనవసరంగా యూరియాను స్టాకు పెట్టవద్దని. రైతులు నల్ల బర్లి పొగాకును సాగు చేయవద్దన్నారు. మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పూరి మెట్ల గ్రామంలో జరుగుతున్న జ్వరాలు క్యాంపును తనిఖీ చేశారు.

యూరియాను పరిమితికి మించి వాడొద్దు

విశాలాంధ్ర-కొండెపి : రైతులు యూరియాను పరిమితికి మించి అధికంగా వాడ రాదని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.మాల్యాద్రి రైతులకు సూచించారు. కొండెపి మండలం పరిధిలోని పెద్ద కండ్లగుంట మరియు జాళ్ళపాలెం గ్రామాలలో సమగ్ర ఎరువుల యాజమాన్య యూరియా వాడకం తగ్గించుట మీద అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎం.మాల్యాద్రి మాట్లాడారు. రైతు సోదరులందరు మట్టి పరీక్షల నమూనాల ఆధారంగా ఎరువులు తగిన మోతాదులో వాడుకోవాలని సూచించారు. ఎరువులు ఎక్కువ మోతాదులో వాడటం మూలాన రైతుకి సాగు ఖర్చు పెరుగుతుంది. జీవన ఎరువులు వాడుకోవాలని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్నారు.

అమలులో 144 సెక్షన్

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు సర్కిల్‌లో 144 సెక్షన్ అమలులో ఉందని రూరల్ సీఐ రామకోటయ్య తెలిపారు. ఈ నెల మొదటి తేదీతో మొదలై 30 వరకు ఉంటుంది అన్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభలు నిర్వహించడం, నిరసనలు, ర్యాలీలు, నిర్వహించడం చట్టరీత్యా నేరం అని అధికారులు హెచ్చరించారు. ప్రజలు నిరసన కార్యక్రమం, ర్యాలీలు నిర్వహించే ముందు తప్పనిసరిగా అధికారుల నుండి అనుమతులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రాచర్ల శ్రీ కోటేశ్వరరావు కుమారుడు ఎస్సై నాగరాజులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొండపి పొగాకు బోర్డులో అదనపు పొగాకు కొనుగోలు

వేలం కేంద్రం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్

విశాలాంధ్ర-కొండపి : కొండపి పొగాకు వేలంకేంద్రం పరిధిలో అధికంగా అనధికారికంగా రైతులు పండించిన పొగాకు పంటకు సంబంధించి కొనుగోలు ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం అవుతుందని కొండపి పొగాకు వేలంకేంద్రం అధికారి జి సునీల్ కుమార్ మంగళవారం తెలిపారు. పొగాకు రైతులు ఇప్పటివరకు 11.39 మిలియన్ కేజీల పొగాకును కొండపి బోర్డులో అమ్ముకున్నట్లు తెలిపారు. అందుకు గాను కేజీ పొగాకు సరాసరి ధర 242.83 రూపాయలు అత్యధిక ధర కేజీ 318, అత్యల్ప ధర కేజీ పొగాకు 120 రూపాయలు రైతుకు దక్కినట్లు తెలిపారు . అందుకుగాను వేలంకరణ పరిధిలోని రైతులకు 277 కోట్ల రూపాయలు అందినట్లు తెలిపారు. అదేవిధంగా అనధికారకంగా పండించిన పొగాకు అమ్మకానికి భారత వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ అనుమతి ఇవ్వటం జరిగినది అని తెలియజేశారు. ఈ ఆదేశాల ప్రకారం పొగాకు బోర్డు అనుమతించిన పరిమితి లో 10 శాతం అధిక ఉత్పత్తికి ఎటువంటి అపరాధ రుసుం లేకుండా

సాధారణ సర్వే చార్జీతో ఒక శాతం, 10 శాతం నుండి 20శాతం వరకు సాధారణ సర్వీస్ చార్జీ 1శాతంతో పాటు అదనపు సర్వీస్ ఛార్జ్ రెండు శాతం, కిలోకి ఒక రూపాయి చొప్పున, 20శాతం పైన అమ్మకమునకు సాధారణ సర్వే చార్జీ ఒక శాతం తో పాటు అదనపు సర్వీస్ శాతం 3శాతం మరియు కిలోకి ఒక రూపాయి అపరాధ రుసుము ఉంటుందని తెలియజేశారు. రైతులు పొగాకు బోర్డును సంప్రదించి అధిక పొగాకు విక్రయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మరియు ఈ దరఖాస్తులు ఒక్కసారి మాత్రమే స్వీకరించబడతాయని పేర్కొన్నారు. కావున రైతులు వారి వద్ద ఎంత మొత్తంలో అధిక పొగాకు ఉందో చూసుకొని ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకుని పొగాకు నారుమడుల యాజమాన్యులు వద్ద రైతులు ఎవరు పొగాకునారు కొనుగోలు చేయరాదని తెలియజేసినారు. అలాగే తగిన రసీదు కూడా ఇవ్వాలని తెలిపారు.

బాలికలు సమయస్ఫూర్తిగా ఉండాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : బాలికల్లో సమయస్ఫూర్తి ఉండేలా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత అన్నారు. మంగళవారం రాచర్ల లో జరిగిన కిశోర్ బాలికల అవగాహన సదస్సులు అవి మాట్లాడారు. విద్య ద్వారానే తెలివి విజ్ఞానం సంపాదించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఎంతో చురుగ్గా విజ్ఞానంగా ఉంటేనే అంత ఉన్నతంగా నిలువచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు మహిళలకు ఉన్న అన్ని చట్టాలు ఫోక్సో యాక్ట్ మొదలైన చట్టాల గురించి అవగాహన మరియు

కిశోరి బాలికలకు శుభ్రత పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఏడిఏను కలసిన ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి దంపతులు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పాలపర్తి రమాదేవి లు సోమవారం ఒంగోలులో వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం వరలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కొరకు నిధులు

మంజూరు చేయించి సహకరించాలని, అలాగే ఈ 12వ తేదీన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో జరుగు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమమునకు హాజరు కావలసిందిగా ఆమె ను వెంకటేశ్వర్లు ఆహ్వానించారు.

యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

- రైతులకు న్యాయం జరిగేంతవరకు అండగా వైసీపీ
- నిరసన కార్యక్రమంలో చుండూరి రవిబాబు

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టి పూర్తిస్థాయిలో సబ్సిడీపై రైతులకు యూరియా, డీఏపీలను అందజేయాలని వైసిపి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ చుండూరి రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుకు అండగా వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక అంబేద్కర్ భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు అర్జీ ఎంత చేసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కృత్రిమ యూరియా కొర త సృష్టిస్తుందని విమర్శించారు. గత ఏడాదితో పోలిస్తే 7 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి అవసరం లేదని కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలో రైతులకు యూరియా అందక నానా ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు వ్యాపారులు యూరియాను నిల్వచేసి అధిక దర కు అమ్ముతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదలన్న, రైతుల అన్న, సంక్షేమ పథకాలు అన్న చిన్న చూపు అని విమర్శించారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో జగన్ను చూసి చంద్రబాబు నాయుడు నేర్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల బ్రహ్మానందరెడ్డి, దుంప రమణమ్మ, కటారి శంకర్, లంకపోతు అంజిరెడ్డి, బొట్ల సుబ్బారావు, బొట్ల రామారావు, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

తహసీల్దార్ సిహెచ్ ఉష

విశాలాంధ్ర-పీసీపల్లి : ఎరువులు హానికారక రసాయనాలు మోతాదుకు మించి వినియోగిస్తుండడంతో భూసారం దెబ్బతింటుందని మోతాదుకు మించి ఎరువులను వాడందని తహసిల్దార్ సిహెచ్ ఉష రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి రంగా కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని నేరేడుపల్లి రైతు సేవా కేంద్రంలో యూరియా ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ నల్ల బార్లీ పొగాకు నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం నల్ల బార్లీ పొగాకు సాగు చేయకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పళ్ళ మల్లికార్జున శాఖ రెడ్డి మాలకొండయ్య పెదమాల కొండయ్య మల్లికార్జున మాలకొండయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అధిక వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర -తాళ్లూరు: యూరియా అధిక వినియోగంపై వ్యవసాయాధికారి ప్రసాద రావు మండల స్థాయి అధికారులతో కలిసి మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాధవరంలో ఎంపీడీఓ సానికొమ్ము సత్యంతో కలసి సచివాలయం ఆవరణలో రైతులకు భూ సార యాజమాన్యంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ బి వి రమణా రావు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అధిక యూరియా వినియోగంతో భూమి నిస్సారమవుతుందని చెప్పారు. రైతులు అవగాహన కలిగి తక్కువ ఖర్చుతో భూసార యాజమాన్యాన్ని పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఆయా కార్యక్రమాలలో మాధవరం పంచాయితీ కార్యదర్శి ఎ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది , వీఏఏలు షేక్ అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరుకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి ఆర్‌డీఓ కార్యాలయానికి మండలం నుండి భారీగా వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది వర్షాలు లేక పండిన అరకొర పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టించటంతో మరింతగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నిరసన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, నూనె వెంకటరెడ్డి, కాలూరి అజయ్ రమణ, గుంటు పోలయ్య, ఇండ్ల శ్రీనివాసులు, బీమినేని వెంకటేశ్వర్లు, బండారు రాజు, విప్పర్ల సుబ్బయ్య, కసిబిసి నాగరాజు, తాళ్లూరి నగేష్, గొంగటి పోలిరెడ్డి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, వై.నాగేశ్వరరావు, పిక్కిలి అంకయ్య, నాగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు గద్దలగుంటలోని కమిటీ హాల్ ప్రాంగణంలో దామచర్ల జనార్ధన్ సారథ్యంలో టిడిపి 30 డివిజన్ అధ్యక్షుడు నత్తల కనకారావు ఆధ్వర్యంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అనుభవజ్ఞులైన అధ్యాపకులుచే ఉచిత ట్యూషన్‌లో చదువు కుంటున్న చిన్న పిల్లలకు వన్ టౌన్ సి.ఐ వై.నాగరాజు చేతుల మీదుగా టీచర్స్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు మ్యూజికల్ చైర్స్ లెమన్ ఆటలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం సీ.ఐ వై.నాగరాజు మాట్లాడుతూ గద్దలగుంట కమ్యూనిటీ హాల్లో బీ.ఈ.డీ చదువుకున్న టీచర్లను ఏర్పాటు చేసి చిన్నపిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్న కనకారావును ఆదర్శంగా తీసుకుని విద్యను అందించడంలో ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాయినేని ధర్మ, హర్ష, నత్తల శ్రీనివాసరావు దారా అంకబాబు. కిరణ్ నాతానీయేల్. ఏడుకొండలు, గద్దలగుంట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ సభలు నిర్వహించొద్దు

విశాలాంధ్ర-కొమరోలు : సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు గిద్దలూరు రూరల్, కొమరోలు, రాచర్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 30 అమలులో ఉందని రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్సైలు, నాగరాజు, కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో బహిరంగ సభలు నిర్వహించడం, నిరసన, మరియు ర్యాలీలు చేపట్టడం చట్టరీత్యా నేరమని అధి కారులు హెచ్చరించారు. నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించుకునేందుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని వారు ప్రజలకు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో 33/11 కెవి రెడ్డిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె, ఎర్రపల్లి, మిట్టమీదపల్లి గ్రామాలకు ఆర్‌డిఎస్ఎస్ కొత్త లైన్లు వేయు కారణంగా బుధవారం ఉదయం 08:30 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరుతున్నాము.

వాణిజ్య పరమైన పొగనారు నర్సరీకి అనుమతులు తప్పనిసరి

- ఒంగోలు-2 వేలం నిర్వాహణాధికారి తులసి

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: వాణిజ్య పరమైన పొగనారు మడుల నర్సరీ ఏర్పాటుకు రైతులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఒంగోలు -2 వేలం నిర్వాహణాధికారి జె తులసి అన్నారు. ప్రతి రైతు రెండు హెక్టార్ల పరిధి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. 2025-26 సంవత్సర పంట కాలానికి బ్యారన్‌లు రెన్యువల్ మొదలు పెట్టినట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుండి మూడు సంవత్సరములకు ఒక సారి రిజిస్ట్రేషన్ చేయటం జరుగు తుందని రైతులు గమనించి రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని పొగాకు ఉత్పత్తిని నియం త్రించుకోవాలని ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో గుడిపూడి రాజా రావు, దొడ్డ సీతారామయ్య, జాగర్ల మూడి రామాంజ నేయులు, దేవ బత్తిన వెంకటేశ్వర్లు, రాయి పాటి వాసు బాబు, మారుతి, వెంకటేశ్వర రావు, పరిటాల రాములు పాల్గొన్నారు.

నల్ల బర్లీ పొగాకు సాగు వద్దు

విశాలాంధ్ర-దొనకొండ: ఈ ఏడాది రైతులు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దంటూ మండల వ్యవసాయాధికారి వి.బాలక్రిష్ణనాయక్ తెలిపారు. మండలంలోని పెద్దన్నపాలెం, గంగదేవిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. రైతులకు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం తెల్ల బర్లీ పొగాకు మాత్రమే సాగు చేసుకోవాలని, నల్ల బర్లీకి బదులు ఇతర పంటలపై దృష్టి సారించాలన్నారు. పంట వేసిన రైతులందరూ ఈ నెల ఆఖరులోగా తప్పక ఈ-పంట నమోదు చేసు కోవాలన్నారు. యూరియాను అధిక మోతాదులో వాడకూడదని, నానో యూరియాను వాడుకోవచ్చన్నారు. యూరియా అధిక ధరలకు అమ్ముతున్నట్లు పిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నానో ఎరువులను అలవాటు చేసుకుందాం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక గ్రామ సచివాలయంలో మంగళవారం వ్యవసాయ అధికారి వడ్డే రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి నిర్మల కుమారి మాట్లాడుతూ యూరియాను పరిమితికి మించి వాడినట్లయితే పర్యావరణాన్ని నాశనం చేస్తుందని అలాగే సారవంతమైన భూమి పనికిరాకుండా పోతుందని రసాయనిక ఎరువులను వాడకం తగ్గించి నానో ఎరువులకు అలవాటు పడాలని రైతులకు సూచించారు. ఏవో రాము మాట్లాడుతూ 2025-26 రబీ సీజన్‌కు నల్ల బార్లీ పొగాకు నిషేధించారని రైతులు వాటిని వేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో సుజాత, పశువైద్యాధికారి శివరామకృష్ణ నాయకులు మండవ మురళీమోహన్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని నివారించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు రసాయన ఎరువుల వాడకండి నివారించాలని ఎమ్మార్వో ఎన్ వాసు, ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప సూచించారు. మంగళవారం మండలంలోని రైతు సేవా కేంద్రాల యందు అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం- నానో ఎరువులను అలవాటు చేసుకుందాం, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని విస్తృత స్థాయి అవగాహన సదస్సులు మండల వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప అధ్యక్షతన అవగాహన కల్పించారు. తహసీల్దారు వాసు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప మూడు జట్లుగా ఏర్పడి రైతులకు సూచనలు ఇచ్చారు. తహసీల్దారు వాసు మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందన్నారు.

రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కారుమంచి

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడును ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావు నియమితులయ్యారు.రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నేతకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.డైరెక్టర్‌గా సిఫార్సు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కారుమంచి కృతజ్ఞతలు తెలిపారు.వెంకట కృష్ణారావుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

స్త్రీ శక్తి పథకానికి విశేష స్పందన

విశాలాంధ్ర - అద్దంకి : జిల్లాలో స్త్రీ శక్తి పథకానికి విశేష స్పందన లభిస్తున్నట్లు బాపట్ల పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సామ్రాజ్యం చెప్పారు. మంగళవారం ఆమె అద్దంకి ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో స్త్రీ శక్తి పథకానికి 212 పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ బస్ సర్వీసులు కేటాయించినట్లు చెప్పారు. గతంలో 40శాతం మంది మహిళలు బస్సులలో ప్రయాణిస్తుంటే స్త్రీ శక్తి పథకం ప్రారంభించాక 60 శాతం మంది ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారత కోసం సీఎం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఈ పథకం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.ఆర్టీసీ బస్సులలో పర్యటించే మహిళలు ఆధార్ కార్డు, పాన్ కార్డు వెంట తీసుకెళ్లాలన్నారు. డిఎం రామమోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రతి రైతు సేవా కేంద్రానికి యూరియా సరఫరా

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రైతులు ఎవరూ కూడా యూరియా కోసం పడి కాపులు కాయటం, ఆందోళన చెందకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్దకి ఎరువులను అందిస్తున్నారని మండల వ్యవ సాయ అధికారి మహమ్మద్ ఫరూఖ్ అన్నారు. మంగళవారం ఆయన గుళ్లపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన పొన్నపల్లి జిడిసిఎంఎస్ 9.9 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు.దీని పంపిణీకి ఆదివారం ఏర్పాటు చేయగా పొన్నపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతు రావడం వలన వారికి సరిపడినంత యూరియా లేకపోవడం చేత రైతులకు టోకెన్సు పంపిణీ చేసి స్థానిక తాసిల్దార్,పోలీస్ అధి కారుల సమక్షంలో పంపిణీ చేశామన్నారు.ఎవరికైతే యూరియా అంద లేదో తిరిగి మరల యూరియా తెప్పించడం జరుగుతుందన్నారు.అందుకు తగ్గట్లు గానే సోమవారం గుళ్లపల్లి 19.8 మెట్రిక్ టన్నుల యూరియాను మంగళ వారం పంపిణీ చేశామని అన్నారు. యూరియా పంపిణీ సరిగ్గా జరిగేందుకు, మండల స్థాయిలో తహశీల్దార్ సిహెచ్ పద్మావతి,ఎస్సై టి.అనిల్ కుమార్, గ్రామ వీఆర్వోల ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి ఎరువులు రెవిన్యూ, పోలీసు, సిబ్బంది సాయంతో నిత్యం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోన్నామన్నారు.

మణికేశ్వరంలో చేపల చెరువుల పరిశీలన

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని మణికే శ్వరం గ్రామంలో చేపల చెరువులను ఫిషరీస్ రెవెన్యూ ఇరిగేషన్ అధికా రులు మంగళవారం పరిశీలించారు. కోళ్ల వ్యర్థాలతో చేపలను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో అధికారులు చెరువులను పరిశీలన చేశారు.హానికరమైన కోళ్ల వ్యర్థాలతో చెరువులలో చేపల పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫిషరీస్ జెడి శ్రీనివాసరావు హెచ్చరిం చారు. తహసిల్దార్ శ్రీచరణ్, గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

బాలనాయుడుని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ముత్తిరెడ్డి బాల నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద సీపీఐ జెండాను,ఏఐటీయూసీ జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,ముత్తిరెడ్డి శ్రీనివాసరావు ఆవిష్కరణ చేసి ముత్తిరెడ్డి బాల నాయుడుకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరకొండ, నాగేశ్వరరావు మాట్లాడుతూ బాల నాయుడుని ప్రతి కార్మికుడు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకుని వారి లక్ష్యాలను ప్రస్తుత సమాజంలో కార్మికులు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఉద్యమాలను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుత సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా కార్మికులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు అధికారులు యాజమాన్యాలు కార్మికులను చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఈ తరుణంలో పోరాటాలకు మంచి రూపకల్పన చేసుకుని కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమించినప్పుడే బాలనాయుడుకి ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. ఆకలి అని ఎవరు వచ్చిన అన్నం పెట్టి చార్జీలకు డబ్బులు ఇచ్చి పంపించే గొప్ప మనసున్న వ్యక్తి బాలనాయుడు అని కొనియాడారు.కార్మికులకు ఎవరు అన్యాయం చేసిన వారి మీద పోరాటం చేయడానికి వెనకడుగు వేయకుండా గొప్ప ధైర్యంగా మాట్లాడే వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఏఐటీయూసీ ముఠా యూనియన్ ఆఫీస్ వద్ద మామిడి బత్తుల అశోక్ ఏఐటీయూసీ జెండాను, మూడో వార్డులో ముత్తిరెడ్డి బాల నాయుడు ఇంటి వద్ద సీపీఐ జెండాను పమిడిపోయిన రామాంజనేయులు ఎగరవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కంచర్ల యేసు రత్నం ఫణీంద్ర,అంజి, నరసింహ, వెంకటేష్,కొండలు తదితర సీపీఐ పార్టీ నాయకులు, ముఠా యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ ఇంకొల్లుకు గురుబ్రహ్మ అవార్డు ప్రదానం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమందికి ఆదర్శప్రాయంగా ఉంటూ, ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును నిర్దేశించిన డాక్టర్ ఇంకొల్లు రంగారావుకు మరో విశిష్ట అవార్డు ఆయనను వరించింది. 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చేత ఎన్నో అవార్డులు పొంది ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఎన్నో పురస్కారాలు ప్రధానం చేశాయి.ఈ క్రమంలో ఈనెల 7వ తేదీన కళాభారతి కల్చరల్ సెంటర్ హైదరాబాదులో మనం ఫౌండేషన్ సంస్థ తరపున డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగారావుకు గురు బ్రహ్మ అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ జ్యోతిష్య గురువు దేవసాని బిక్షపతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే ఓ ప్రక్క జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ఉద్యోగ విరమణ అనంతరం ఇప్పటికీ ఆరేపల్లి పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులకు హిందీ. విద్యాభ్యాసాన్ని అందిస్తూ వారికి యోగాసనాలు,క్విజ్ కార్యక్రమాలు, చెకుముకి టెస్టులో ఉత్తమ ఫలితాలు, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడం వలన ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు.మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసిపి ఎలమంచిలి వెంకటరమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి గొప్ప వ్యక్తులను సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి నాతో ఎంతో పరిచయం ఉన్నప్పటికీ తన స్వప్రయోజనం కోసం కాకుండా అనేక రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను కలుసుకొని వారిని వేదిక పైకి తీసుకొని వచ్చి సత్కరించే గొప్ప మనసున్న వ్యక్తి అన్నారు. విశిష్ట అతిథి దైవజ్ఞనిధి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన సిటీ కల్చరల్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ తరపున 100కుపైగా కార్యక్రమాల నిర్వహించిన చక్రవర్తి ముందు ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత శ్రీనివాసరావు,ప్రముఖ గాయని స్వప్న,లెక్చరర్లు సి.దుర్గా భవాని,స్రవంతి తదితరులు పాల్గొన్నారు. అవార్డు పొందిన రంగారావును మండల అధికారులు,మిత్రులు శ్రేయోభిలాషులు, జిల్లా జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు, చార్వాక్, వేదాంసిక శ్రీనిత్యానంద, కాటూరు నాగేశ్వరావు అభినందనలు తెలిపారు.

సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు మేలు

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని కొండమంజులూరు, కోటపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిం చాలన్నారు. అలాగే ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో పాక్స్ ప్రెసిడెంట్ రావుల సింగరకొండ, నాయకులు గద్దం నాగేశ్వరావు, వ్యవసాయ సహాయకులు పవిత్ర, రోజి, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో జరుగుతున్న ఎరువుల బ్లాక్ మార్కెట్ అమ్మకాలను నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం మంగళవారం చీరాలలో ఘనంగా జరిగింది. పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు, బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున పాల్గొన్నారు.ముందుగా ముక్కోణం పార్క్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి చీరాల ఆర్డీవో కార్యాలయం వద్ద వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలకు ఎరువులు అందకుండా బ్లాక్ మార్కెట్‌కి మళ్లించడం సహించబోమని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గానికి చెందిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని దేశాయిపేట 2, 3 రైతు సేవా కేంద్రాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వరి పంట వేసిన రైతులకు సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. అలాగే వరి సహా ఏ పంటలు వేసిన రైతులైనా తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు పి.వినయ్ కుమార్, దేశాయిపేట వెటర్నరీ అసిస్టెంట్, అలాగే గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

వైసీపీ నేత రాజుకు కరణం పరామర్శ

విశాలాంధ్ర - సంతమాగులూరు : గురిజేపల్లికి గ్రామానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా సంతమాగులూరు మండల కన్వీనర్ పెరుమాళ్ల రాజు ఇటీవల అనారోగ్యం కారణంగా రాజు కుమారునికి శస్త్ర చికిత్స చేయించారు. ఆ విషయం తెలుసుకున్న చీరాల వైసీపీ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ మంగళవారం ఆ బాబును పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సంతమాగులూరు మండల కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు, నాయకులు చిరంజీవి, నాని,అంగడి నాగేశ్వరరావు, కేసరి చెన్నారెడ్డి, బండి వెంకట్రావు, చవిటిపాలెం రంగయ్య పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్ బాబు నిరుద్యోగ యువతీ యువకులకు సూచించారు.మంగళవారం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు.జాబ్ మేళాకు 178 మంది హాజరు కాగా 86 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రణయ్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్,కళాశాల సీనియర్ లెక్చరర్ రాజకుమార్,స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపీనాథ్,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సముద్రంలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలు ఆచరించడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు అలల ఉధృతతకు తట్టుకోలేక సముద్రంలోనికి వెళుతున్న క్రమంలో ప్రక్కనే స్నానాలు ఆచరిస్తున్న నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి సాయి ఆ ముగ్గురిని రక్షించబోయి చావును కొనితెచ్చు కోవడం బాధాకరమని పర్యాటకులు వాపోయారు. డ్రోన్ కెమెరాలతో గమ నించిన పోలీసులు గజ ఈత గాళ్ళ సహాయంతో ముగ్గురిని రక్షించగా క్రింది భాగంలో ఉన్న సాయి కనిపించక పోవడంతో గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికి మృత్యువాత పడి సాయి బయటికి రావడంతో తోటి స్నేహితుడు, తీరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి వివరాలను సేకరించగా విజయవాడ పట్టణానికి చెందిన సాయి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యను అభ్యసిస్తున్నట్లు సమాచారం. గజ ఈతగాళ్ల సహాయంతో రక్షించ బడిన హైదరాబాద్ వాసులు హుటాహుటినా కారులో వెళ్లిపోవడంపై సర్వత్ర విమర్శలు గుప్పెస్తున్నాయి. పోలీసులు సీసీటీవీ కెమెరాల ఆధారంగా హైదరా బాద్ వాసులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. తీరంలో స్థానాలు ఆచరించేవారు పటిష్ట భద్రతను పాటిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్లుసూచించిన స్థాయిలో మాత్రమే స్నానాలు ఆచరించాలని పోలీసులు కోరుచున్నారు.

బాలుడి వైద్యం కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని చెన్ను బోట్లవారి పాలెంకు చెందిన పేర్లి సాత్విక్ అదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. బాలుడికి మెదడు వాపు వ్యాధి రావటంతో తల్లిదండ్రులు హాస్పిటల్లో చేర్పించారు.మూడు లక్షల వరకు వైద్య ఖర్చులకు భరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గనిపిశెట్టి గోవింద రావును సంప్రదించి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. స్పందించిన గనిపిశెట్టి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. ఉపాధ్యాయులు స్పందించి రూ.1,91,900 విరాళంగా అందించారు. మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద బాలుడు తల్లి శిరీషకు నగదును అందించారు. సహకారం అందించిన ఉపాధ్యాయులకు ప్రధాన ఉపాధ్యాయులు గనిపిశెట్టి గోవిందరావు,బాలుడు తల్లి శిరీష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటస్వామి, మండల విద్యాధికారులు బాల కోటేశ్వరరావు, వెంకటరామయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాతమాగులూరులో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : పాతమాగులూరులో మురుగునీటి వ్యవస్థను పునరుద్ధరించడానికి పారిశుద్ధ్య పనులను మంగళవారం చేపట్టారు. గ్రామ సర్పంచ్ జిర్రా విజయబాబు దగ్గర ఉండి జేసీబీ సాయంతో ప్రధాన రహదారి పక్కనే కాలువలో పూడిక తీయించారు.గ్రామ పురవీధుల్లో ఉన్న సైడు కాలువల్లో మురుగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసు కోన్నామని అన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు బ్లీచింగ్, ఎబెట్ ద్రావణాన్ని కూడా పిచికారీ చేయిస్తామని తెలిపారు.

వెల్లలచెరువు సొసైటీలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : వెల్లలచెరువు సొసైటీలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ కె.రవిబాబు సొసైటీ ఉద్యోగ సిబ్బందితో మాట్లాడుతూ రికార్డుల ప్రకారం యూరియా, ఇతర ఎరువుల నిల్వలు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. యూరియా కొరత లేదని, దుష్ప్రచారం నమ్మవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎమ్మార్పీ ధరలకు ఎరువుల విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎరువుల విషయంలో అన్నదాతలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు రైతులకు యూరియా బస్తాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ సైదా, ఏఎస్సై శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ ఏడుకొండలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీపీ నిజాంపట్నం మండల అధ్యక్షులు పరిశా నాగ కిషోర్ సూచించారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ చొరవతో మంగళవారం మండలంలోని దిండి గ్రామంలో పరిశా నాగ కిషోర్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన హెల్ప్ హస్పటల్ వారి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు ఉచిత గుండె వైద్య పరీక్షలు చేసి వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు సాగుదారు హక్కు పత్రాలు పొందాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులందరూ తాము సాగు చేసే పంటలకు సాగుదారు హక్కు పత్రాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్విపి కుమారి అన్నారు. మండలంలోని చిమటవారిపాలెం, వింజనంపాడు గ్రామాలలో గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కె.రవి కుమార్, ఏవో కుమారి సెక్రటరీ నగేష్ మాట్లాడుతూ కౌలు రైతులందరూ ఖరీఫ్లో సాగు చేసే పంటలకు గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి సాగుదారు హక్కు పత్రాలు పొందాలని, ఈ పంటలో కూడా నమోదు చేసుకుంటే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి వీలవుతుందన్నారు. శనగలో ఎండు తెగులు నివారణకు చిరుధాన్యపు పంటలైన జొన్న,సజ్జ,మొక్కజొన్నలతో పంట మార్పిడి చేసుకోవాలన్నారు. తదుపరి ట్రైకోడెర్మా విరిడీ నీ పశువుల ఎరువుతో కలిపి సాయిల్ అప్లికేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు జిలాన్, సౌమ్య, వి.ఆర్.వో రవి, అగ్రికల్చర్ జిలానీ, ఏ.హేచ్ దివ్య, రైతులు గండు వీరశంకరరావు, గండు శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, వీరాంజనేయులు, బి.శ్రీనివాసరావు, డి.అనిల్ కుమార్, ఏ.సుధాకర్, జి.రమేష్, కె.నాగేశ్వర రావు,ఆర్.వెంకటేశ్వరరావు, టి.నాగేశ్వరావు, జి.అయ్యప్ప, గండు గోపీకృష్ణ, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర - కారంచేడు : కారంచేడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఎరువుల పంపిణీ కార్యక్రమం కారంచేడు తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఎరువుల కొనుగోలు కోసం పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. రైతులు క్రమంగా క్యూలో నిలబడి తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులు తీసుకున్నారు.సరిపడా స్టాక్ను అధికారులు ముందుగానే సిద్ధం చేసి, సిబ్బంది పర్యవేక్షణలో పారదర్శకంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించడంతో కార్యక్రమం సజావుగా సాగింది. సమయానుకూలంగా ఎరువులు అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న ఆనందం దేనిలో ఉండదని బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణం 19వ వార్డు మార్కెట్ నివాసి అయినా నాగూర్ కుటుంబానికి జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు పసుపులేటి మహేష్,విజయరావు నరేష్,సాంబ సతీష్, ఎస్.కె ఆసియాకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో విన్నకోట సురేష్ ఎల్లప్పుడూ ముందుంటారని అందుకోసం ఆయన స్వచ్ఛందంగా తన సొంత డబ్బుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అఖండ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి వృద్ధులకు, చిన్నారులకు,అగ్ని బాధితులకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అలాగే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఫౌండేషన్ తరపు నుంచి వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనను జనసేన నాయకులు అభినందించారు.

పేద విద్యార్థులకు వాసవిక్లబ్ చేయూత

విశాలాంధ్ర - పర్చూరు : వాసవి క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత ఇవ్వటం అభినందనీయమని మండల విద్యాధికారి-1 శివ కోటేశ్వరరావు కొనియాడారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారి సౌజన్యముతో నిర్వహిస్తున్న సరస్వతి విద్యా పథకం ద్వారా రూ.5,000 చెక్కును వాసవి క్లబ్, యద్దనపూడి వారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 పి.వెంకట రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదుగుల నాగిరెడ్డి,యద్దనపూడి వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పోలిశెట్టి హనుమంతరావు, యద్దనపూడి వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్తూరి వెంకట రాంబాబు,కార్యదర్శి పోలిశెట్టి బసవయ్య, కోశాధికారి పి.వి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, వైవి సుబ్బారావు, కిషోర్, బొజ్జా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వంకాయలపాటి ప్రమీల రాణి స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆర్డిఎస్ఎస్ స్కీములో కావూరు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి నగరం సబ్స్టేషన్ వరకు 33 కె.వి కొత్త లైను ఏర్పాటులో భాగంగా కావూరు సబ్ స్టేషన్లో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం బుధవారం సబ్స్టేషన్కు సంబంధించి 11 కె.వి నడింపల్లి ఫీడర్, 11 కెవి రాంబట్లపాలెం ఫీడర్,11 కె.వి కావూరు ఫీడర్కు సంబంధించి మతివారి పాలెం, ఆరేపల్లి, నడింపల్లి, పొన్నపల్లి, తుమ్మలపాలెం, బలుసుల పాలెం, కావూరు గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని డిప్యూటీ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సురేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా ఉల్లాస్ శిక్షణ : ఎంపీడీవో

విశాలాంధ్ర - కంభం : సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా కేంద్ర ప్రాయోజిత పథకమైన ఉల్లాస్ (అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమం వయోజనులకు వరమనీ ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ శిక్షణ పథకం ద్వారా వృత్తి నైపుణ్యాలతో బాటు, జీవన నైపుణ్యాలను సొంతం చేసుకోవచ్చని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాశాస్త్రం, నిరంతర విద్యతో సత్ఫలితాలను సాధించేందుకు వాలంటరీ టీచర్లకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు అబ్దుల్ సత్తార్ ,శ్రీనివాసులు మాట్లాడుతూ విద్య ఆవశ్యకతను,సామాజిక బాధ్యతలను వివరించారు. అనంతరం వయోజన విద్య సమన్వయకర్త,రవీంద్రారెడ్డి, ఏపిఎం మాధవి, అంగన్వాడి సూపర్వైజర్లు బోధన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు.

వైద్యశాలను పరిశీలించిన తహశీల్దార్, ఎంపీడీవో

విశాలాంధ్ర - పొన్నలూరు : కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక వైద్యశాలను మంగళవారం తహశీల్దార్ పుల్లారావు ఎంపీడీవో డాక్టర్ పి సుజాత పరి శీలించి, రికార్డులను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్, నాయకులు మండల మురళీమోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాన్ని డిఎల్డిఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని గ్రామ సచివాలయాన్ని కనిగిరి డిఎల్డిఓ కే శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. గత ఏడాది, ఈ ఏడాది వసూలు చేసిన పన్ను పుస్తకాలను అటెండెన్స్ రిజి స్టర్ను పరిశీలించారు. ఇంటి పన్నులు విధిగా వసూ లు చేయాలని పంచా యతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావుకు సూచించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లోని ట్రేడ్ లైసెన్స్ వ్యాపారులతో మాట్లాడి బకా యిలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అంబవరం పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర - సిఎస్పురం : మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఫోరం చేయూత అందించింది. ముప్పాళ్ళ తిరుపాలు రాజు, బసివి హనుమంతరావు, నరసింహాచార్యులు పూర్వ విద్యార్థుల ఫోరం తరఫున 200 మంది విద్యార్థులకు ఆటవస్తువులైన హెూప్స్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడల ప్రాధాన్యం ఎంతగానో ఉంటుందని, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి చేయూత అందించడం దాతలకు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మహమ్మద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో రెవెన్యూ కార్యాలయం

విశాలాంధ్ర - పుల్లచెరువు : మండలాల వ్యవస్థ ఏర్పడినప్పుడు నిర్మించిన పుల్లలచెరువు మండల తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రజలు భయా భ్రాంతులకు గురవుతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు కార్యాలయం దుస్థితి చూసి అసహనానికి గురవుతున్నారు. మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్నా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో కార్యాలయం పెచ్చులూడి ఎప్పుడు ఊడి పడుతుందోనని ఉద్యోగులు భయంతోనే విధులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రెవిన్యూ కార్యాలయం కూలే దశలో ఉంది. జిల్లా కలెక్టర్ స్పందించి కార్యాలయానికి మరమ్మత్తుల కోసం నిధులను కేటాయించి బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్సైజ్ స్టేషన్ను తనిఖీ చేసిన అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర - చీమకుర్తి : చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కే.విజయ అసిస్టెంట్ సూపరిటెండెంట్ జనార్ధన్. మంగళవారం చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు. పెండింగ్లో ఉన్నటువంటి కేసులను త్వరితగతిని పూర్తి చేయాలని సీజ్ చేసిన వాహనాలను వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. అనంతరం మద్యం దుకాణాలను తనిఖీ చేసి ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మాలని దుకాణదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సుకన్య, ఎస్సై నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు జడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు

విశాలాంధ్ర - సింగరాయకొండ : జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు స్థానిక సింగరాయకొండ మండల పరిధిలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎంపికైనట్లు స్కూలు ప్రధానోపాధ్యాయులు కే మహాలక్ష్మి మంగళవారం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోని చాగోలు పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున మంచి ప్రదర్శన ఇవ్వడం ద్వారా సిహెచ్. పల్లవి, డి సుసాన్ గ్లోర్య రాష్ట్ర జట్టుకు ఎంపికైనారని వచ్చేనెల 26 నుండి 30 వరకు మధ్యప్రదేశ్ లో భోపాల్ లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారని ఆమె అన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, లావణ్యకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపిక అయిన ఇద్దరు విద్యార్థులకు ఒంగోలులోని అమృత హార్ట్ హాస్పిటల్ డాక్టర్ కేశవ్ రవాణా ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురికి కాలువలు అధ్వానం

పట్టించుకోని పురపాలక సిబ్బంది

విశాలాంధ్ర - దర్శి : దర్శి పురపాలక సంఘం వెలమ వారి వీధి 19వ వార్డులో ఉన్న మురికి కాలువ నీరు నిల్వ ఉండడం తో దోమలకు నిలయంగా మారింది. ఈ మురికి కాలువ నీరు ఎటు పోలేని పరిస్థితిలో నిలబడి ఒకే చోట మురికి నీరు చేరడంతో పాదచారులు అనేకఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పురపాలక సంఘం సిబ్బంది అప్పుడప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారుగాని శాశ్వత పరిష్కారం చేయడం లేదు. అందువల్ల సైడుకాలువలు మురికినీరు నిండి రోడ్లమీదికి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికైనా పౌరపాలక సంఘం సిబ్బంది స్పందించి శాశ్వత సైడ్ కాలువలనునిర్మించి, మురికి నీరు లేకుండా చూడాలని, ప్రజలు ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలంలో సైడ్ కాలవలు పూర్తిగా నిండిపోయి, ఇండ్లలో ఉన్న నీరు బయటికి పోయే మార్గం లేక గృహస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన పురపాలక సంఘం కమిషనర్ స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

యూరియా అధిక వాడకం అనర్ధదాయకం

విశాలాంధ్ర - అద్దంకి : యూరియా అధికంగా వాడకం అనర్ధదాయకమని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎప్రాయిం అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ యూరియా విచ్చల విడిగా వాడకం వలన పంటలు పురుగు, తెగుళ్ల బారిన పడతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా వినియోగించాలని నానో యూరియా 500 ఎం.ఎల్ బాటిల్ ధర రూ.225 ఉంటుందని, ఇది ఒక బస్తా యూరియాతో సమానమని తెలిపారు.నానో యూరియా వినియోగం వలన పంట ఏపుగా పెరుగుతుందని,నీటి కాలుష్యం జరగదని తెలిపారు. మండలంలో యూరియా 50 టన్నులు అందుబాటులో ఉన్నాయని మరో రెండు రోజులలో 100 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి వస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని, దినేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

పేద కార్మిక వర్గాల పోరాట యోధుడు ఏచూరి



విశాలాంధ్ర - దర్శి : ఉన్నతస్థాయి కుటుం బంలో పుట్టిన సీతారాం ఏచూరి జీవితాంతం పేద, కార్మిక వర్గాల కోసం సమసమాజ స్థాపన కోసం జీవిత కాలం పోరాడారని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు తాండవ రంగారావు అన్నారు. సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సభలో రంగారావు మాట్లాడుతూ 1970 నుంచి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉంటూ ఎమర్జెన్సీ తర్వాత జేఎన్ యు కి ఛాన్సలర్ గా ఉన్న ఇందిరాగాంధీ నీ రాజీనామా చేయించిన ఘనత సీతారాం ఏచూరిది అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ వ్యాస రచన పోటీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించి అమెరికా అధ్యక్షుడు తోనే బ్రేక్ ఫాస్ట్ తీసుకున్న ఘనత సీతారాం ఏచూరి అని, జేఎన్యు విద్యార్థి సంఘం నాయకుడిగా, సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఒక 11 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా తన పదవులను పేద ప్రజల కోసం ఉపయోగించిన సీతారామ్ ఏచూరి గొప్ప నాయకుడని అన్నారు. కార్యక్రమానికి ఉప్పు నారాయణ స్వాగతం పలుకగా కె వి పిచ్చయ్య అధ్యక్షత వహించారు.తొలుత ఏచూరి చిత్రపటానికి యం.యల్లమందారెడ్డి పూల మాలవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే భాషా, సిహెచ్ ఆదినారాయణ,ఎస్ రంగమ్మ ,టి పద్మ, సిహెచ్ లక్ష్మీ, రాజు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, డి.రామక్రష్ణారెడ్డి,కేవిపికె నాయకులు రామ్మోహన్, రమణయ్య పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్నా.. అక్కడే విధులు

- శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని కూచినపూడి పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో ఏ సమయంలో స్లాబు పెచ్చులూడి పైన పడతాయోనని వైద్యశాలలో పనిచేసే పశువైద్యాధికారితో పాటు సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం ఈ పశువైద్యశాల భవనాన్ని నిర్మించారు. కూచినపూడితో పాటు చుట్టుపక్కల గ్రామాలైన గరువుపాలెం, బొర్రావారిపాలెం, ప్రజ్ఞం, కొన ఫలం, కళ్లిఫలం, పల్లమెరక, అచ్యుతపురం గ్రామాలకు చెందిన పశుపోషకులు వైద్యం కోసం తమ పశువులను ఇక్కడకు తీసుకొస్తుంటారు. అయితే ప్రస్తుతం ఈ పశు వైద్యశాల భవనం శిథిల దశకు చేరింది. భవనంలోని గదులపై కప్పు స్లాబు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటపడుతున్నాయి. దీనికి తోడు వర్షాలు కురిసిన సందర్భాల్లో స్లాబుతో పాటు గోడలు నీటి చెమ్మలు ఏర్ప డుతున్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడు పెచ్చులూడిన స్లాబులో నుంచి వర్షపు నీరు గదుల్లో కారుతుంది. ఈ కారణంగా వైద్యశాలలోని మందులు, రికార్డులు ఇతరత్రా ఆఫీస్ సామాగ్రి తడిసిపోతున్నాయి. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి పశు వైద్యశాల భవనానికి మరమ్మతులు చేయించాలని పశుపోషకులు కోరుతున్నారు.

- నిధులు మంజూరు అవగానే మరమ్మతులు చేయిస్తాం : ఈ విషయమై రేపల్లె పశుసంవర్ధక శాఖ ఏడీ బెల్లంకొండ నాంచారయ్యను వివరణ కోరగా శిథి లావ స్థకు చేరిన కూచినపూడి పశువైద్యశాల భవనానికి మర మ్మతులు చేయించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని, సెకండ్ ఫేజ్‌లో నిధులు మంజూరు అవగానే మరమ్మతులు చేయిస్తామని ఆయన తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలనలో కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : సూర్యలంక బీచ్‌లో ఈనెల 26,27,28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఫెస్టివల్‌ను వేడుకగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను తక్షణమే ప్రారంభిం చాలని కలెక్టర్ ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు ,ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్‌కు వచ్చే రహదారికి ఇరు వైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, అధికారులు తదితరులు ఉన్నారు.

ఈ క్రాప్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని చీరాలనగర్, కొత్తపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం చీరాల మండల వ్యవసాయ అధి కారి పి.నిర్మలా దేవి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు టి.రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంటను ఖరీఫ్ సీజన్‌కు ఈ క్రాప్ చేయించు కోవలసినదిగా కోరారు. వరి పంట అధిక దిగుబడి రావ డానికి అవసరమైన సూచనలు చేశారు. గడ్డి కలుపు నివారణకు బిస్ పైరిబాక్ సోడియంను నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రుద్రాంబ, విఏఏ మనీషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలపాడులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - సంతమా గులూరు : మండలంలోని కొమ్మాల పాడు, మామిళ్లపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళ వారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ సైదా మాట్లాడుతూ పొగాకు పంట వేయవద్దని రైతులకు సూచించారు. అలాగే ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, కంది, మిర్చి, పత్తి, వరి పంటలపై దృష్టి సారించాలని చెప్పారు. మిర్చిలో సమగ్ర యాజ మాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రైతులు,రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి పంటలను పరిశీలించారు.

మండలంలో రీ-సర్వే ప్రారంభం

- రైతులు హక్కు పత్రాలతో హాజరు కావాలని అధికారులు పిలుపు

విశాలాంధ్ర - కారంచేడు : మండల పరిధిలోని కారంచేడు, స్వర్ణ, కుంకలమర్రు గ్రామాలలో భూముల రీ-సర్వే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. భూములపై స్పష్ట మైన రికార్డులు సిద్ధం చేసి, భవిష్యత్తులో వివాదాలు లేకుండా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రీ-సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు.రీ-సర్వేలో భాగంగా రైతులు తమ భూములను ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవడం అత్యవసరం అని తహశీల్దార్ నాగరాజు స్పష్టం చేశారు. ఇందుకోసం రైతు లు తమ వద్ద ఉన్న కొను గోలు పత్రాలు, వంశ పారంపర్య హక్కు పత్రాలు లేదా కోర్టు ఉత్తర్వులు తప్పనిసరిగా తీసుకురా వాలని సూచించారు. ఈ పత్రాలు సమర్పించి నప్పుడే భూమి రికార్డులు డిజిటల్ రూపంలో నమోదవుతాయని వెల్లడించారు. రైతులు తమ భూముల రిజిస్ట్రేషన్ కోసం 5 రోజుల్లోపు గ్రామ సచివాలయంలోని వీఆర్వో వద్ద గానీ లేదా తహశీల్దార్ కార్యాలయం వద్ద గానీ హాజరై అర్జీలు దాఖలు చేయాలని సూచించారు. ఆలస్యం చేస్తే భూముల రికార్డులు ఆన్‌లైన్‌లో నమోదు కాకపో వడంతో భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.భూమి పత్రాలు స్పష్టంగా ఆన్‌లైన్‌లో ఉండటం వలన భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండ వన్నారు. కాబట్టి ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహశీల్దార్ నాగరాజు పిలుపునిచ్చారు.

జనసేన ప్రమాద బీమా చెక్కు అందజేత



విశాలాంధ్ర - సంతమాగులూరు : పాతమాగులూరుకు చెందిన జనసేన పార్టీ క్రియా శీలక కార్యకర్త మాడ గోపీ ఇటీవల రోడ్డు ప్రమా దంలో చనిపోయారు. ఆయ నకు జనసేన సభ్యత్వం ఉన్నందున ప్రమాద భీమా కోసం దరఖాస్తు చేసుకు న్నారు.మంగళగిరిలో ఉన్న పార్టీ సెంట్రల్ కార్యాల యం ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో అర్జీని పరిశీ లించి, ప్రమాద భీమా కింద రూ.5 లక్షలను విడుదల చేశారు.మంగళవారం ఆ చెక్కును అందిం చేందుకు సెంట్రల్ ఆఫీసు బృందం పాతమాగు లూరు వచ్చింది. వారితోపాటు ప్రకాశం జిల్లా యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి, జనసేన రాష్ట్ర అధికార ప్రతి నిధి రాయపాటి అరుణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్, జిల్లా నాయకులు మలగా రమేష్, కందుకూరి బాబు, బెల్లంకొండ సాయిబాబు అతిథులుగా హాజర య్యారు. ముందుగా ఆ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్య దర్శి చల్లా వెంకటకృష్ణారావు ఆధ్వర్యం లో గోపీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పంపిన ఉత్తరం సందేశాన్ని చదివి వినిపించారు.బాధిత కుటుంబాలకు జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రమాద భీమా చెక్కు ను అతిథుల సమక్షంలో పార్టీ క్రియాశీలక వాలం టీరు అడపాల సాయి చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జేపీస్పీ మండల నాయకులు గాదె రామాంజనేయులు, నారదాసు హరిబాబు, నారదాసు వాసు, వెంగలశెట్టి సీతయ్య, రామయ్య, గోపాల రాము పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విభాగమునకు రెగ్యులర్ ప్రాతిపదికన న్యాయ మూర్తిగా వి.లీలా శ్యాంసుందరి మంగళవారం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సింగరాయకొండ బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకమీదట రెగ్యులర్ గా సింగ రాయకొండ కోర్టును నిర్వహిస్తారని, అదేవిధంగా ఈనెల 13న అనగా రెండవ శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సింగరాయకొండ కోర్టు ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన లోక్ ఆధాలత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేసులు త్వరితగతిన పరిష్కారం పొందేందుకు లోక్ ఆధాలత్ మంచి వేదిక అని, దీని ద్వారా కేసులు పరిష్కారం కావడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని తెలిపారు. కేసులు దీర్ఘకాలం కొనసాగ కుండా త్వరగా ముగించడానికి ఇది మంచి అవకాశం అని, దీనిని అందరు వినియోగించుకోవాలని ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సింగ రాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు, కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పంతగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రాఘవేంద్ర, రియాజ్ పఠాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో యూరియా నిల్వలు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అన్ని రైతు సేవ కేంద్రాల్లో యూరియా నిల్వలు ఉన్నా యని, రైతులు ఎవరూ కంగారు పడవద్దని మండల వ్య వసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ అన్నారు. మండలంలోని గంటాపురం, చెరుకుపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అవసరమైనంత మేరకే యూరియా ఎరువులు వాడాలని మోతాదుకు మించి వాడకూడదని తెలిపారు. యూరియా ఔట్‌రీచ్ ప్రోగ్రాం లో భాగంగా రైతులతో మాట్లాడుతూ మోతాదుకు మించి అత్యధికంగా యూరియా వాడడం వల్ల నేల ఆరోగ్యం, మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతిని, క్యాన్సర్ వంటి వ్యా ధులకు కారణమవుతుందని పేర్కొన్నారు. పంటలకు పైపాటుగా యూరియాకు బదులు నానో యూరియాను వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ విస్తరణాధికారి చిన్న శేషగిరి మాట్లాడుతూ డ్రిప్పు, స్ప్రిం క్లర్ 90 శాతం రాయితీపై సరఫరా చేస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్, యానిమల్ హస్బెండ్రీ సిబ్బంది హుస్సేన్, రైతుసేవా కేంద్రం సిబ్బంది మహబూబ్ సుభాని, రైతులు పాల్గొన్నారు.